ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 15.07.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఈరోజు నుంచి అమల్లోకి వచ్చిన సందర్భంగా, తెలంగాణ నుంచి యునైటెడ్ కింగ్‌డమ్‌కు వెళ్లే ఎగుమతి సరుకులను ఈ ఉదయం హైదరాబాద్ నుంచి పలువురు ఉన్నతాధికారులు జెండా ఊపి ప్రారంభించారు.
2. బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ సమ్మిట్ 2026లో భాగంగా "బెస్ట్ లేబర్ ప్రాక్టీసెస్ ఇన్ బ్రిక్స్ ఫ్యామిలీ కంట్రీస్ పై ఈరోజు హైదరాబాద్ లో ప్రత్యేక ప్లీనరీ సమావేశం జరిగింది.
3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారు.
4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల వరకు అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

---------------------------------------

**CETA**

భారత్-యునైటెడ్ కింగ్‌డమ్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఈరోజు నుంచి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా, తెలంగాణ నుంచి యునైటెడ్ కింగ్‌డమ్‌కు వెళ్లే ఎగుమతి సరుకులను ఈ ఉదయం హైదరాబాద్ నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో.. తెలంగాణ పరిశ్రమలు & వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ అదనపు డైరెక్టర్ డాక్టర్ సంపత్ కుమార్, విశాఖపట్నం ఎస్ఈజెడ్ డిప్యూటీ కమిషనర్ భవానీ శ్రీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అధిపతి ఆర్.పి. నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం ద్వారా అనేక రకాల ఉత్పత్తులపై సుంకాల తొలగింపు, సరళీకృత

కస్టమ్స్ విధానాలు, మెరుగైన నియంత్రణ సహకారం ద్వారా భారతీయ ఎగుమతులకు మెరుగైన మార్కెట్ ప్రాప్యత లభిస్తుందని, తద్వారా అన్ని రంగాల ఎగుమతిదారులకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని అంచనా వేస్తున్నారు. ఈ ఒప్పందం ప్రకారం, సుంకాల తొలగింపుతో యూకే మార్కెట్లో తెలంగాణ ఉత్పత్తుల పోటీతత్వం మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

**GS/RNU/HYD**

-----------------------------------

**బ్రిక్స్ ట్రేడ్ యూనియస్ సమ్మిట్**

హైదరాబాద్‌లో జరుగుతున్న  బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ సమ్మిట్ 2026లో భాగంగా బెస్ట్ లేబర్ ప్రాక్టీసెస్ ఇన్ బ్రిక్స్ ఫ్యామిలీ కంట్రీస్ పై ప్రత్యేక ప్లీనరీ సమావేశం ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి  మాట్లాడుతూ... దేశ ఆర్థిక ప్రగతికి కార్మికులే అసలైన నిర్మాతలని, వారి సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల మధ్య నైపుణ్యాల గుర్తింపు, పరస్పర సహకారం పెరగాలని, మహిళా కార్మికులకు సమాన అవకాశాలు కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

**HYD -PTC**

----------------------------

**రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. కొద్దిసేపటి క్రితం శంకుస్థాపన కార్యక్రమ స్థలానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమం పూర్తయ్యాక మధ్యాహ్నం  దివిటిపల్లిలోని అమర రాజా గిగా కారిడార్‌లో సెల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.

**డెస్క్**

-------------------------------

**రేవంత్ టూర్**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం వనపర్తి జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో కలెక్టర్ ఆదర్శ్ సూరభి, ఎస్పీ సునీత రెడ్డి నేతృత్వంలో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. భద్రత కోసం 850 మంది పోలీసులను మోహరించారు. మధ్యాహ్నం హెలికాప్టర్ ద్వారా కొత్తకోట చేరుకోనున్న ముఖ్యమంత్రి, అక్కడ కొత్తగా నిర్మించిన ప్రభుత్వ బాలికల పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తారు.

**పీటీసీ - వనపర్తి**

----------------------------------

**శ్రీధర్ బాబు**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ జడ్పీ బాలికల హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎఫ్ డీఆర్ సైన్స్ సెంటర్ ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, విజయేంద్ర ప్రసాద్, ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ జనరల్ సెక్రటరీ జయప్రకాశ్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

**డెస్క్**

----------------------------------

**బండి సంజయ్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈరోజు కరీంనగర్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నగరంలోని 47వ డివిజన్ రాంనగర్, 62వ డివిజన్ మంకమ్మతోట లో UIDF నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులను మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు లతో కలిసి శంకుస్థాపన చేసారు.

**పిటిసి, కరీంనగర్**

--------------------------

**సీతక్క**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ ఉదయం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, పలు పథకాల కింద బడ్జెట్ విడుదల, వ్యయంపై జిల్లాల వారీగా పనితీరు పరిశీలనపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లు, పప్పు సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, భవనాల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు.

**డెస్క్**

------------------------------

**సహచరి**

ప్రతి ఇంటికి భద్రత... ప్రతి మహిళకు శక్తి అనే నినాదంతో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్, సెర్ప్ సంయుక్తంగా మీ సురక్ష – సహచరి అనే మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను 'కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లు'గా తీర్చిదిద్దే లక్ష్యంతో మహిళలకు ప్రత్యేక సదస్సులు నిర్వహించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాలు-మోసాల నివారణ, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన, రోడ్డు భద్రత, చట్టపరమైన హక్కులు-రక్షణ, అత్యవసర పోలీస్ సేవల వినియోగంపై మహిళలకు సమగ్ర శిక్షణ అందించారు.

**బైట్ - మల్కాజ్గిరి సిపి సుమతి**

**పీటీసీ - మల్కాజ్ గిరి**

---------------------------

**ఈటల రాజేందర్**

గోదావరి నీటిని కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి ఎత్తిపోత్తల ద్వారా తరలించి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో ఆయన ఆకాశవాణి తో మాట్లాడుతూ.....

**బైట్...బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్**

**పీటీసీ - మంచిర్యాల**

----------------------------

**పాల్వాయి హరీష్ బాబు**

కేంద్ర ప్రభుత్వం ప్యారాక్వాట్ డైక్లోరైడ్ అనే గడ్డి మందును దేశ వ్యాప్తంగా నిషేధించడానికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేయడం శుభ పరిణామని సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు అన్నారు.

**బైట్ హరీష్ బాబు**

**పీటీసీ - ఆసిఫాబాద్**

--------------------------

**సిరిసిల్ల - కలెక్టర్**

SIR లో భాగంగా ఓటర్లు తప్పనిసరిగా తమకు కేటాయించిన పారంను పూర్తి చేసి సమర్పించాలని, ఈ ఫారంలను సమర్పిస్తేనే వారి పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ....

**బైట్ – కలెక్టర్ గరిమా అగర్వాల్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

--------------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల వరకు అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. తూర్పు, ఆగ్నేయ జిల్లాలలో ఒకటి రెండు చోట్ల పేడి, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

**పీఎస్**

----------------------------------

**కేటీఆర్ ఢిల్లీ**

బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు నేతృత్వంలో ఓ బృందం ఈ రోజు ఢిల్లీ వెళ్లింది. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని ఈ బృందం కేంద్ర భారీ పరిశ్రమలు & ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామికి విజ్ఞప్తి చేయనుంది. కేటీఆర్ తో పాటు రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్న , ఖానాపూర్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్, CCI సాధన సమితి నాయకులు ఉన్నారు.

డెస్క్

--------------------------------